## మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్సు నిర్మిస్తా

**- దుకాణాలు కోల్పోయిన వారికి న్యాయం చేస్తా**



సమావేశంలో ప్రసంగిస్తున్న అభ్యర్థి అమిలినేని

**కళ్యాణదుర్గం, మార్చి 31 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణ నడిబొడ్డులో ఉన్న విలువైన మున్సిపల్ స్థలంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సును నిర్మించి, రోడ్డు విస్తరణలో పూర్తి దుకాణాలు కోల్పోయిన వారికి సముచిత న్యాయం చేసేందుకు కృషి చేస్తామని, డ్రైనేజీలు, మౌళిక సదుపాయాల కల్పన తాను కృషి చేస్తామని టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హామీ ఇచ్చారు. ఆదివారం తన నివాసగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామానికి చెందిన 1,2వ వార్డుల వైకాపా కౌన్సిలర్లు అబ్రహం, అనసూయమ్మలను పార్టీ ఖండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి అహ్వానించారు. ఇంకా దొడగట్ట గ్రామం నుండి చేరుతున్న ప్రజలకు కండువాలు కప్పి అహ్వానించారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ తమ పార్టీలో చేరుతున్న వైకాపా కౌన్సిలర్లను అ పార్టీ నాయకులు బెదింపులకు గురి చేస్తున్నారని, అలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని అమిలినేని పేర్కొన్నారు. అవసరమైతే తాను స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లేందుకు కూడా వెనుకాడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వై.పి.రమేష్; బిక్కి రామలక్ష్మి గోవిందప్ప, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మాజీ వైఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణమోహన్ దొడగట్ట గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి టిడిపి ఎంపి అభ్యర్థిని కలిసిన పుట్టపర్తి నాయకులు



అంబికాను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**పుట్టపర్తి రూరల్ మార్చి31 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అనంతపురం ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మి నారాయణను అధిష్టానం ప్రకటించిన నేపద్యంలో పుట్టపర్తి కి చెందిన పలువురు టిడిపి నాయకులు హిందూపురంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్బంగా ఆయనను పూలమాలలతో సత్కరించారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, టిడిపి నాయకులు మాలమనోహర్, ఆంబులెన్స్ రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిసన్నిధిలో సంగీత విభావరి



మహాసమాధి చెంత అనంతపురం క్యాంపస్ విద్యార్థులు

**పుట్టపర్తి రూరల్ 31 ప్రభాతవార్త**

పుట్టపర్తి ప్రశాంతినిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో ఆదివారం సాయంత్రం 'ప్రేమకు ప్రేమతో' అను సంగీత విభావరి కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి విద్యాసంస్థలు అనంపురం క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో డిగ్రి పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు వారి కృతజ్ఞతా గీతాలను ఆలపించారు. ఈ గీతాలలో వారికి బాబా వారితో ఉన్న అనుబంధాన్ని కీర్తిస్తూ సాగింది. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సాయిభక్తులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ

**-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన భక్తి గీతాలాపనలు**



కార్యక్రమంలో పాల్గొన్న చర్చి ఫాస్టర్ ప్రమిలా జోసఫ్, ప్రత్యేక ప్రసంగీకులు బ్రదర్ ఇజక్ ప్రభుతేజ

**ఉరవకొండ, మార్చి 31,ప్రభాతవార్త**

ఉరవకొండ మండల వ్యాప్తంగా చర్చిల్లో ఈస్టర్ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గుడ్ ఫ్రైడే రోజు శిలువపై అసువులు బాసిన యేసు ప్రభువు మూడో రోజున సమాధి నుంచి భక్తులకు దర్శనమిచ్చాడని గుర్తుగా ఈ పండుగను క్రైస్తవులు జరుపుకొంటుండగా స్థానిక సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు కొన సాగాయి. ఏసును కీర్తిస్తూ భక్తి గేయాలపనలు అందరినీ భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. ఈ సందర్బంగా ఫాస్టర్ ప్రమీళా జోసఫ్, ప్రత్యేక ప్రసంగీకులు బ్రదర్ ఇజక్ ప్రభుతేజ, సిస్టర్ సోని సౌజన్య మాట్లాడుతూ క్రీస్తు యేసు సిలువ మరణ ం, సమాధి ఆయన పునర్థానము క్రైస్తవ విశ్వాసానికి ఆధారం, మూల మన్నారు. సర్వలోకానికి క్రీస్తు యేసు పునర్థానము లోకాన్ని తండ్రిలో సమాధాన పరచే అద్భుత కార్యమన్నారు. క్రీస్తు యేసు పునర్థానమే లేకపోతే లోకానికి నిరీక్షణ లేదన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘం కార్యదర్శి ఎం.ఎస్. షాహీన్, జాయింట్ సెక్రెటరీ ఎస్.జగదీష్, ట్రెజరర్ యం.భాస్కర్‌బాబు, సంఘం పెద్దలు సాకే భాస్కర్, రాజేశ్వరి భూషణం, లాల్ ప్రసాద్, ఆర్.దావీదు, స్వర్ణసుజాత, మీనుగ వంశీ బాబు, యస్.కిషోర్‌మాము, హెచ్.సుధాకర్, యస్.విజయ్‌కుమార్ పాల్గొన్నారు

## పెద్ద కౌకుంట్ల చర్చిలో ఈస్టర్ వేడుకలు

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలోగల చర్చిలో ఆదివారం జరిగిన ఈస్టర్ పండుగ వేడుకల్లో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసు క్రీస్తు పునరుత్థాన పవిత్ర దినం క్రైస్తవ లోకానికి పర్వదినమన్నారు. ప్రభువు చూపించిన ప్రేమ, శాంతి, సహన మార్గంలో అందరూ పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘం పెద్దలు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**ఈస్టర్ పండుగ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు**

## చంద్రబాబుకు మరోసారి పరాభవం తప్పదు

**- మెట్టు గోవిందరెడ్డి**



విలేఖర్లతో మాట్లాడుతున్న వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

**రాయదుర్గం, మార్చి 31 ప్రభాతవార్త:**

ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా మంజూరైన సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారికి ఇంటిఇంటికి చేర్చడమే వాలంటీర్ల వ్యవస్థ అని ఈ వ్యవస్థపై కడుపుమండిన తెలుగుదేశం పార్టీ వారు మాజీ ఎన్నికల కమీషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌ను అడ్డం పెట్టుకొని వాలంటర్ల వ్యవస్థను రద్దు చేయించడం తెలుగుదేశం పార్టీ వారు తవ్వుకున్న గోతిలో వారే పడ్డారని రాయదుర్గం వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంకాలం మెట్టు నివాసంలో విలేఖర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల్లోనే ఫించన్ల పంపిణీని వృద్దులకు ఇంటి వద్దకే తీసుకెళ్లి అందించడం అమోగమన్నారు. ఈ రోజు ఈ వాలంటర్ వ్యవస్థను రద్దు చేయడం దురదృష్టకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రూ.2.60వేల కోట్లు వాలంటర్ల ద్వారా అర్హులైన వారికి అందించామని, గతంలో జన్మభూమి కమిటీలు అవకతవకలకు పాల్పడే వారని ఆరోపించారు. రమేష్ కుమార్‌ను అడ్డం పెట్టుకొని ఈ వ్యవస్థను రద్దు చేయడం పిచ్చుకపై బ్రహ్మాస్రం లాంటిదని అన్నారు.

**కౌన్సిలర్ పద్మజ కుటుంబ సభ్యుల బలవంతంతోనే పార్టీ మారింది**

23వ వార్డు కౌన్సిలర్ పద్మజ కుటుంబ సభ్యుల భలవంతంతోనే వైసీపిని వీడి తెలుగుదేశంలోకి వెళ్లిందని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆమెకు పార్టీ మారడం ఇష్టంలేదని, ఆమె పార్టీ మారినందున తమ పార్టీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, కన్వీనర్ అరవ శివప్ప, నాయకులు పొరాళ్ల శివ, కౌన్సిలర్లు గోవిందరాజులు, సంజీవ, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలపై హెచ్చరికలు

**డి.హీరేహాళ్, మార్చి 31 ప్రభాతవార్త:**



చెక్‌పోస్టులో రికార్డులను తనిఖీ చేస్తున్న డిఎస్పీ శ్రీనివాసులు

కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టులోన్ల వాహనాల తనిఖీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ శ్రీనివాసులు కాపలా పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం డి.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం చెక్‌పోస్టును ఎస్సై గురుప్రసాద్‌రెడ్డితో కలిసి తనిఖీ చేసి వాహనాలను తనిఖీ చేయువిధానము, పాటించవలసిన పద్దతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను కాపలా పోలీసులకు ఆయన సూచించారు. కర్ణాటక ఆటో చిత్రదుర్గం జిల్లా ఇటు బళ్లారి జిల్లా ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మీదుగా జాతీయ రహదారిపై వాహనాల రద్దీ అధికంగా ఉంటుందని విధుల నిర్వహణలో అన్ని జాగ్రత్తలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ చెక్‌పోస్టుల మీదుగా అక్రమంగా కర్ణాటక మద్యం, డబ్బు ఆంధ్రాలోకి ప్రవేశించే అవకాశాలు మెండుగా ఉంటాయని ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఈ రహదారిపై తిరిగే అన్ని రకాల వాహనాలను తనిఖీ చేసి పంపాలని ఆయన సిబ్బందికి పలు జాగ్రత్తలు వివరించారు. విధుల నిర్వహణలో ఉన్న సిబ్బంది తనిఖీల విషయంలో అజాగ్రత్తగా ఉంటూ ఎలాంటి చిన్న పొరపాటులకు తావిచ్చినా ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన ఈ తనిఖీల్లో భాగంగా చెక్‌పోస్టులో సిబ్బంది నిర్వహిస్తున్న వాహనాల తనిఖీల నమోదు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

## డాగ్‌స్వాడ్‌తో తనిఖీ

**కణేకల్లు, మార్చి 31 ప్రభాతవార్త:**

కణేకల్లు మండలంలోని కణేకల్లుక్రాస్ ఫామ్ హౌస్ నందు తిప్పారెడ్డి అనే రైతు కాపురం ఉంటున్నాడు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తిప్పారెడ్డి ఫామ్‌హౌస్‌కి వచ్చి నాటు పిస్తులుతో బెదిరించి సుమారు 10తులాల బంగారు, రూ.40వేలు నగదు దోచుకెళ్లినట్లు బాధితుడు తిప్పారెడ్డి తెలిపారు. సంఘటనా స్థలానికి ఆదివారం డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్ రప్పించి విచారణ చేపట్టారు. ఈ సందర్బంగా బాధితుడు తిప్పారెడ్డి మాట్లాడుతూ శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నాటు పిస్తోలు, కొడవలతో ఇంటికి వచ్చి బెదిరించి డబ్బు, నగదు తీసుకొని మమ్మల్ని అందరిని ఒక రూమ్‌లోకి నిర్బందించి బయట తాళం పెట్టి వెళ్లిపోయారన్నారు. వెనకాల కిటికి తలుపుదార కేకలు పెట్టడంతో దూరంలో ఉన్న కొట్టం వాళ్లు వచ్చి తలుపు తీయడంతో బయటికి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.



విచారణ చేపడుతున్న డిఎస్పీ శ్రీనివాసులు

## తెలుగుదేశం కార్యకర్త గుండెపోటుతో మృతి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, మార్చి 31 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలోని తాండాలో శనివారం అర్ధరాత్రి దాటాక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్‌నాయక్(40) గుండెపోటుతో మృతి చెందారని అతని భార్య నీలాబాయి తెలిపారు. అతనికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఏప్రిల్ 18న పెద్దకుమార్తెకు వివాహం నిశ్చయమైంది, ఆయన చనిపోవడం వల్ల బెలుగుప్పతాండాలో వారి బంధువులు శోక సంద్రంలో మునిగిపోయారు. అందులో భాగంగా బెలుగుప్ప గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, కంచురాముడుల ఆ ధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం వస్తే పిల్లలకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నింధితుడి పై కేసు నమోదు... ఎస్సై

**డి.హీరేహాళ్, మార్చి 31 ప్రభాతవార్త**

డి.హీరేహాళ్ మండల పరిధిలోని హొసగుడ్డం గ్రామానికి చెందిన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు ఆదివారం డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి గ్రామానికి చెందిన ఓ మహిళ ఇంటి వద్ద నిద్రిస్తుండగా ఆదే గ్రామానికి చెందిన లోకేష్ మహిళ చేయి పట్టుకోబోవడం జరిగిందని ఎస్సై తెలిపారు. బాధిత మహిళ మేల్కొని గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో నింధితుడు ఘటనాస్థలం నుంచి పిరాయించడం జరిగిందన్నారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు నింధితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## 40 ఏళ్లు పార్టీకి సేవ చేస్తే ఇచ్చే గౌరవం ఇదేనా

**-మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆవేదన**

**-టికెట్ విషయంలో చంద్రబాబు పునరాలోచించుకోవాలి**

**-స్థానికులకే టికెట్ ఇవ్వాలంటూ సంతకాల సేకరణ**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

**గుంతకల్లు, మార్చి 31 ప్రభాతవార్త**

గత 40 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తే తమ కుటుంబానికి చంద్రబాబు ఇచ్చే గౌరవం ఇదేనా అని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు టికెట్ విషయంలో చంద్రబాబు పునరాలోచించుకోవాలని కోరారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, టిడిపి ముఖ్యనాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి కార్యకర్తలకు అండగా వుంటామంటూ భరోసా కల్పిస్తామన్నారు. గుంతకల్లు టికెట్ విషయంలో చంద్రబాబునాయుడు కార్యకర్తల మనోభావాలను పట్టించుకోకుండా పక్క జిల్లా వారికి టికెట్ ఇవ్వడం బాధాకరమన్నారు. దీంతో కార్యకర్తలతో పాటు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని తూచా తప్పకుండా చేశామన్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో రోడ్లపైకి వచ్చి ధర్నాలు, దీక్షలు చేస్తూ కేసులు బనాయించుకున్నామన్నారు. అయినా బెదరకుండా ముందుకు సాగడం జరిగిందన్నారు. టికెట్ విషయంలో చంద్రబాబు పునరాలోచించి సరైన నిర్ణయం తీసుకోకపోతే ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమంటూ హెచ్చరించారు. స్థానికులకే టికెట్ కేటాయించాలంటూ సంతకాలు సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికారప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్, నాయకులు తలారి మస్తానప్ప, కేశప్ప, మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, ఆయా మండలాల నాయకులు, క్లస్టర్లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీని అడ్డుకోవడం సరైందికాదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**గుంతకల్లు, మార్చి 31 ప్రభాతవార్త**

వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పంచుతున్న సామాజిక పెన్షన్లను అడ్డుకోవడం సరైందికాదని వైసిపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్‌చైర్మన్ రామ లింగప్ప, వైసిపి పట్టణాధ్యక్షులు సుంకప్పలు అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు వ్యవస్థలను మేనేజ్ చేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. నిమ్మగడ్డ రమేష్‌ను అడ్డుపెట్టుకుని కోర్టుకు వెళ్లి పెన్షన్ల పంపిణీని అడ్డుకున్నారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వాలంటీర్లతో పాటు సచివాలయం వ్యవస్థను రద్దు చేస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు మార్కెట్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త**



క్రైస్తవులు ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ఎస్, గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిఎస్ఐ, క్యాతలిక్, హొరేబ్, యెహోవా మందిరం, తదితర ప్రధాన చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా స్వస్థతశాలలో రెవరెండ్ అద్భుతకుమార్, మణికుమారిలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు బోధనల మేరకు ప్రజలు శాంతియుత జీవనం కొనసాగించాలన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ




రంజాన్ తోఫా అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిరుపేదలైన ముస్లింలకు ఉపవాస దీక్ష సౌకర్యార్థం ఆదివారం నిత్యావసర వస్తువులతో కూడిన తోఫాను అందచేశారు. ఈ సందర్భంగా జమతే ఇస్లామి హింద్ సంస్థ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు దాదాపు 80 వేల రూపాయల విలువ చేసే కిట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నాయకులు ఫజులుల్లా, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రెబల్ అభ్యర్థిగా సురేష్‌బాబు



**సురేష్‌బాబు (ఫైల్‌ఫోటో)**

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త**

గుంతకల్లు మండలం శంకరబండ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సురేష్‌బాబు టిడిపి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

రెండు దశాబ్దాలుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా పార్టీ అభ్యర్థిత్వం కోసం కృషి చేస్తున్నప్పటికి అధిష్టానం గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభ్యర్థిత్వాన్ని పునఃపరిశీలించాలని లేనిపక్షంలో తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో వుంటానని ఆయన ప్రకటించారు.

## గుత్తిలో వరుస చోరీలు

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో ఆదివారం వేర్వేరు ప్రాంతాల్లో మూడు చోరీలు జరిగాయి. అనంతపురం రోడ్డులో వున్న గోల్డెన్ కేఫ్ టి స్టాల్‌తో పాటు మరో దుకాణంలో 20 వేల రూపాయల విలువైన సిగరెట్లు, 10 వేల రూపాయల నగదు అగంతకులు చోరీ చేశారు. అదేవిధంగా కాల్వగడ్డ ఆంజనేయస్వామి దేవాలయం వెళ్లే రహదారిలో కరీం అనే వ్యక్తికి చెందిన మోటర్‌సైకిల్‌ను చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## టిడిపి అభ్యర్థుల భారీ ర్యాలీ



టిడిపి అభ్యర్థులు జయరాం, అంబికా ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త**

పట్టణంలో ఆదివారం గుంతకల్లు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బాచుపల్లిలోని సుంకులమ్మదేవాలయం వద్ద ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. తదుపరి వేలాది మంది కార్యకర్తల నడుమ దాదాపు 5 కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఆర్థికంగా సంక్షోభంలో వున్న రాష్ట్రాన్ని గట్టెక్కించి అభివృద్ధి పథంవైపు తీసుకెళ్లేందుకు ఎన్‌డిఎ కూటమిని ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ర్యాలీలో నియోజకవర్గం వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులతో పట్టణంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు నేత తమ్మినేని రంగన్న పోరాటం స్ఫూర్తిదాయకం..!

**-6వ వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్**

**-సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్న తనయుడు రాజశేఖర్**



ఛాయాపురంలో తమ్మినేని రంగన్న స్తూపంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

కమ్యూనిస్టు దివంగత నేత ఛాయాపురం తమ్మినేని రంగన్న సేవలు స్ఫూర్తిదాయకం, ఆదర్శప్రాయమని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఆదివారం తమ్మినేని రంగన్న 6వ వర్ధంతి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగగా ఆయనతోపాటు తనయుడు తమ్మినేని రాజశేఖర్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి, డాక్టర్ ఎర్రిస్వామి, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజినేయులు, పార్టీ నియోజకవర్గ మాజీ కార్యదర్శి రామాంజినేయులు, పార్టీ మాజీ మండల కార్యదర్శి నిరంజన్‌గౌడ్ ,తాలుకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు, ఉపాధ్యక్షుడు సంగప్ప తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తమ్మినేని రంగన్న దంపతుల వి గ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో తమ్మినేని రంగన్న స్మారక స్తూపంవద్ద నివాళులర్పించారు. ఈ సందర్బంగా సి.జాఫర్ తదితరులు మాట్లాడుతూ రాకెట్ల నారాయణరెడ్డి, ప్యాపిలి కోటిరెడ్డి తదితరులతో కలిసి రంగన్న పేదల పక్షాణ భూపోరాటాలు చేశారని కొనియాడారు. నేటితరం కమ్యూనిస్టులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. తనయుడు తమ్మనేని రాజశేఖర్ మాట్లాడుతూ రంగన్న పేరుతో త్వరలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, మల్లేసి, తలారి మల్లికార్జున, సుల్తాన్, నారాయణమ్మ, మల్లరాముడు, రసూల్, నాగలక్ష్మి, ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరుణ్ రషీద్, మాజీ నాయకులు మంజునాధ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రూ.37 కోట్లతో గ్రామీణ రోడ్ల నిర్మాణం..!

**-నాడు మాటిచ్చి రూ.1.8 కోట్లతో రోడ్డు వేయించి మీ ముందుకొచ్చాం**

**-వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి**

**-వెలిగొండ గ్రామంలో కొనసాగిన విజయ సంకల్ప యాత్ర**

**-ప్రలోభాలతో గెలవాలనుకొంటున్న కేశవ్‌కు బుద్ది చెప్పాలని పిలుపు**



ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థిస్తున్న వై.ప్రణయ్‌రెడ్డి

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 37 కోట్ల రూపాయలతో గ్రామీణ రహదారులను నిర్మించి ప్రజల ఇబ్బందులను పరిష్కరించడం జరిగిందని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో ఆయన ఆదివారం 'విజయ సంకల్ప యాత్ర' నిర్వహించారు. తొలుత స్థానిక సిద్దప్పస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో రోడ్‌షో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల క్రితం వెలిగొండ ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకొని 1.8 కోట్లతో కొత్త బీటీ రోడ్డు వేయించి నేడు ఓట్లు అడగడానికి వచ్చామన్నారు. నియోజకవర్గంలోని 545 మంది నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్లలో ఒక్క వెలిగొండ గ్రామానికే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు డీబీటీ, నాన్ డీబీటీ కింద 24 కోట్ల రూపాయలు వచ్చిందన్నారు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయని తాగునీటి సమస్యను రాజకీయం చేసి ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. ఎమ్మెల్యే పదవి, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా వై.విశ్వేశ్వరరెడ్డి నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో మంచి జరిగిందని అనుకుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వీరాంజినేయులు, కమ్మ, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు బి.తేజోనాథ్, జోగి వెంకటేష్, కె.గోవిందు, పెన్నహోబిళం దేవస్థానం కమిటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, స్థానిక వైసీపీ నాయకులు నాగప్ప, శివ తదితరులు పాల్గొన్నారు.

05ATP31_05ATP31.qxd 01-04-2024 AM 12:40 Page 1



# తెలుగుదేశం పార్టీకి రాజీనామా
## - జగన్ సమక్షంలో పార్టీలో చేరనున్న అత్తారు

కదిరి, మార్చి 31 ప్రభాతవార్త

కదిరి తెలుగుదేశం పార్టీకి మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే అత్తారు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీకి రాజీనామా లేఖను జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబుకు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలం తెలు గుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా, విప్‌గా కొనసాగానని, పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తలకు, నాయకులతో పార్టీ కార్యక్రమాలు నిర్వహజుస్తు వచ్చానన్నారు. తనకు మైనార్టీలకు చేసిన ద్రోహంపై ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో తాను అభివృద్ధి చెందుతున్న కొంత మంది ఓర్వలేక సమావేశంలో అవమానం చేశారన్నారు. ఇవి బరించలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.


పార్టీకి రాజీనామా లేఖను చూపుతున్న మాజీ ఎమ్మెల్యే అత్తారు

**నేడు జగన్ సమక్షంలో చేరిక :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేడు 1న సోమవారం కదిరి పర్యటనకు బస్సు యాత్రలో భాగంగా వస్తున్న సందర్భంగా ముఖ్య మంత్రి జగన్ సమక్షంలో వైసీపీలో చేరుతున్నట్లు కదిరి మాజీ ఎమ్మెల్యే అ త్తారు చాంద్‌బాషా తెలిపారు. ముస్లిం మైనార్టీలంతా తమకు సహకరించాలని ఆయన కోరారు.

## డ్రైవర్ సేవలు అభినందనీయం
### - ఎన్ఎంయు నాయకులు మూకా హరి మోహన్

కదిరి,
మార్చి 31 ప్రభాతవార్త


సన్మానిస్తున్న ఎన్ఎంయు నాయకులు

విధి నిర్వహనలో అప్రమత్తంగా ఉండి ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చే వాడే ఆర్టిసి డ్రైవర్ అని అసిస్టెంట్ మేనేజర్ మోకా హరి మోహన్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టిసి డిపిలో 32 సంవత్సరాల కాలం లో ఎలాంటి ప్రమాదాలు, ఫిర్యాదుకలు తావు లేకుండా విధులు నిర్వమించిన ఆర్టిసి డ్రైవర్ పి.సుబ్బ రాయుడు పదవీ విరమణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి డిపో అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా మోకా హరి మోహన్ మాట్లాడుతూ.. డ్రైవర్లకు ప్రతి అవయవం పని చేయాలని, ఏ అవయవం పని చేయకున్నా, లోపించినను అర్ధాంతరంగా ఉద్యోగం నుంచి తీసి వేయడం జరుగుతుందన్నారు. ప్రతి డ్రైవర్ మంచి అలవాట్లతో జీవితం కొనసాగి ంచాలని తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సుబ్బరాయుడుకు, సుబ్బరాయుడు దంపతుకలు నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో దుశ్శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు నాయకులు ఎన్వి. రమణ, ప్రభాకర్‌రెడ్డి, గంగన్న, రామచంద్ర, రవీంద్ర, సోమిరెడ్డి, అజీజ్ బాషాలు పాల్గొన్నారు.

## వైసీపీలోకి పలువురి చేరిక

కదిరి,
మార్చి 31 ప్రభాతవార్త


పార్టీలో చేరిన వారికి సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్

కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం సంజీవపల్లి గ్రామానికి పలువురు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్ నివా సంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మన్యం రవికుమార్‌రెడ్డి ఆధ్వర్య ంలో మగ్బుల్ అహ్మద్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కుసుమతర్ చౌదరి, మధుసూధన్‌చౌదరిలు చేరారు.

**బిజెపి నుంచి వైసీపీలోకి చేరిక :** పట్టణానికి చెందిన బిజెపి మైనార్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి షారుఖ్ తన అనుచరులతో కలిసి వైసీపీలో చేరారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిమగ్బుల్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈసందర్బంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి కృషి చేసినా ఏ మాత్రం గుర్తింపు ఇవ్వలేదని ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మగ్బుల్ అహ్మద్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి
### - జెడ్పిటిసి అనిత విశ్వనాథ్‌రెడ్డి

నల్లచెరువు,
మార్చి 31, ప్రభాతవార్త:


కార్యక్రమాన్ని విజయంతం చేయాలని పిలుపునిస్తున్న జెడ్పిటిసి అనితా విశ్వనాథ్‌రెడ్డి

నేడు జరగబోవు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నల్లచెరువు మండలానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా స్థానిక వైసిపి నాయకులు విశ్వనాథ్‌రెడ్డి హెచ్‌పిపెట్రోల్ బంక్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుటాగుళ్ళ నుండి బయల్దేరి వేమారెడ్డి కూడలి, అంబేద్కర్ కూడలి, ఇందిరాగాంధీ కూడలి, జీవిమానుకూడలి మీదుగా పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఇఫ్తార్‌విందులో పాల్గొంటారనీ, సాయంత్రం 4 గంటలకు కదిరిలోని వేమారెడ్డి కూడలి, పూలే విగ్రహం దగ్గర ప్రజలును ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగిస్తారన్నారు. కావున నల్లచరువు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో వైసిపి నాయకులు పాలయేకరి డైరెక్టర్ దశరథరామయ్యనాయుడు, బిసి సెల్ లక్ష్మీపతి యాదవ్, కల్లిపల్లి శ్రీనివాసులు, జోగన్నపేట సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, బాబాఖాన్, వైసిపి నాయకులు శ్రీదర్‌రెడ్డి, షమీవుల్లా, రవి, హనుమంతరెడ్డి, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీలోకి చేరికలు


వైసిపి పార్టీకి తనవంతు కృషి చేస్తా చిన్నపెరెడ్డి


వైసిపి పార్టీలోకి చేరుతున్న టి.సదుము గ్రామస్తులు

తనకల్లు, మార్చి 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని టి.సదుము గ్రామంలో సర్పంచ్ సుజాతమ్మ భర్త చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇతర పార్టీల నుండి వైసిపి పార్టీలోకి ఎమ్మెల్యే అభ్యర్థి నివాసంలో చేరడం జరిగింది. చంద్రబాబునాయుడు ప్రజలకు మోసం చేసే వ్యక్తిని ఆయన పద్ధతులు నచ్చలేదని, ఇచ్చిన మాటను నలబెట్టుకోడని, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని మోసం చేశాడని అందుకే వైసిపి పార్టీలోకి చేరడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ మీ మంచితనానికి ఎప్పుడూ చోటు ఉంటుందని, మీ అందరికీ అందుబాటులో ఉండి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ గ్రామాలలో సైనికు లుగా పనిచేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నపరెడ్డి, షేక్షావలి, రియాజ్, సిద్దిక్, కాలేశా,ఇంతియాజ్, రియాజ్, కాసీం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, మార్చి 31 ప్రభాతవార్త


ఎమ్మెల్యే కేతిరెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ

మండలంలోని చుక్కలూరు గ్రామంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలను మర్యాదపూర్వ కంగా కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేసి మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట పలువురు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## నవోదయ పరీక్షల్లో ఎంపికైన వశిష్ట పాఠశాల విద్యార్థిని

కదిరి, మార్చి 31 ప్రభాతవార్త


ఎంపికైన విద్యార్థిని లక్ష్మిప్రసన్న

ఓడిసి మండల కేంద్రంలోని వశిష్ట పాఠశాలకు చెందిన ఆర్.లక్ష్మిప్రసన్న అనే విద్యార్థి నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పిట్టాబా బురెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యార్థి లక్ష్మిప్రసన్న ఇటీవల నవోదయలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమప్రతిభ కనబర్చిం దన్నారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని నవోదయకు ఎంపిక కావడంపై ఉ పాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా గరుడోత్సవం

యల్లనూరు, మార్చి 31 ప్రభాతవార్త


గరుడవాహనంపై శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం గరుడోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్స వాల్లో భాగంగా రాత్రి స్వామివారు గరుడవాహనంపై వెంయిన్ బజార్, కోటవీధి, పాతపేటలో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## శ్రీలక్ష్మీవేంకటరమణస్వామిని దర్శించుకున్న హర్షవర్ధన్‌రెడ్డి

యల్లనూరు,
మార్చి 31 ప్రభాతవార్త


హర్షవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకట రమణస్వామి వారిని ఆదివారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి దర్శించు కున్నారు. స్వామివారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆయన ఆలయానికి చేరుకుని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటరమణస్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందచేసి ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్, రవి, చంద్రశేఖర్, తదితరులు వున్నారు.

## ఈశాన్య పట్టభద్ర విధాన పరిషత్ ఎన్నికలు.... సీపీఎం మద్దతుతో బరిలోకి...- ఎన్.ప్రతాపరెడ్డి

బళ్లారి, మార్చి31, ప్రభాతవార్త;


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ప్రతాపరెడ్డి, గురుశాంత, సత్యబాబులు

జూన్‌లో జరిగే ఈశాన్య పట్టభద్రుల క్షేత్రం నుంచి విధాన పరిషత్‌కు జరిగే ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఆమ్ ఆద్మి పార్టీ ఇప్పటికే మద్దతు ప్రకటించింది. ఇప్పుడు సీపీఎం పార్టీ కూడా మద్దతునిస్తుందని అభ్యర్థి నారా ప్రతాప్‌రెడ్డి తెలపారు. తన కార్యాలయంలో ఆదివారం ఉదయం పత్రికాగోష్టి లో మాట్లాడిన ఆయన సీపీఎం పార్టీ గ్రాద్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతునిస్తుండడం సంతోషదాయకమని, 2018 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను పోటీ చేయగా, ప్రథమ ప్రాశస్త్యపు ఓట్లు హెచ్చుగా వచ్చినా వేల సంఖ్యలో చెల్లని ఓట్ల కారణంగా తాను ఓటమి చెందినట్లు చెప్పారు. అయినా తాను ఈ క్షేత్రం పరిధిలో నిరంతరంగా గ్రాద్యుయేట్ ఓటర్‌లను శైక్షణిక, సామాజికపరమైన పోరాటాలతో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు, ఈసారి ఎన్ని కల్లో తనకు మొదటి ప్రాధాన్యపు ఓటును వేసే తలంపుతో ఉన్నట్లు, ఈ క్షేత్రం శైక్షణిక, ఉద్యోగ అవకాశాల సేవలకు అవకాశం కల్పిస్తారన్న విశ్వాసం ఉన్నదన్నారు. యేళ్ల తరబడి క్షేత్రం పరిధిలోని అనేక కాలేజీల్లో అతిథి ఉపన్యాసకులుగా పనిచేస్తున్న వారి వేతనాలు పెరగకపోగా, వారి ఉద్యోగాల అభద్రతపై పోరాటం చేయాల్సి ఉన్నదన్నారు. ఎస్ఎస్ఎల్సీ పరీక్షలు జరిగిన సందర్భంలో కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని 7 జిల్లాల్లో మాత్రం ప్రత్యేకంగా వెబ్ కెమెరాలు పెట్టినట్లు, కేవలం మౌఖిక ఆదేశంతో ఇది జరిగిందని, ఇతర జిల్లాల్లో వెబ్ కెమెరాలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పత్రికాగోష్టిలో పాల్గొన్న సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకుడు ఎస్.వై.గురుశాంత మాట్లాడుతూ ఇప్పటివరకు కళ్యాణ కర్ణాటక భాగం నుంచి ఎన్నికైన ఎమ్మెల్సీలు ఏమి చేశారో...? తెలియకుండా ఉంది. స్థానికులకు ఉద్యోగాలు తదితర సమస్యల పట్ల గళం విప్పడంలో ప్రతాప్‌రెడ్డి సమర్థమైన వ్యక్తి అని, ఈసారి తమ పార్టీ ప్రతాపరెడ్డికి మద్దతునిస్తుందన్నారు. ఆయన గెలుపుకు తమ సీపీఎం పార్టీ కార్యకర్తలు, పదాధికారులు విస్తృతంగా పర్యటించి గ్రాద్యుయేట్ ఓటర్‌లను ఒప్పించి ఓటు వేసేలా ప్రయత్నం చేస్తామని చెప్పారు. పత్రికా గోష్టిలో సీపీఎం పార్టీ నాయకుడు జె.సత్యబాబు, చంద్రకుమారిలు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండిస్తూ ఇండియా కూటమి ప్రతిఘటన

బళ్లారి, మార్చి31, ప్రభాతవార్త; ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మి పార్టీ అధినేత కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండిస్తూ కాంగ్రెస్ తదితర పార్టీలతో కూడిన ఇండియా కూటమికి చెందిన వందలాది మంది పదాధికారులు, కార్యకర్తలు నగరంలో ప్రతిఘటన చేపట్టారు. కేజ్రీవాల్ అరెస్ట్ చర్యను రాష్ట్రపతి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించి తద్వారా పాలనా పెత్తనాన్ని తన చేతుల్లోకి తీసుకునే కుతంత్రంతో ఈ చర్యకు పాల్పడిందని ఆరోపించారు. ఆమ్ ఆద్మి పార్టీని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ కుట్రలో భాగంగా కేజ్రీవాల్ అరెస్ట్ జరిగిందని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి దేశ ప్రజానీకం గుణపా ఠం చెబుతుందని ఆందోళనలో పాల్గొన్న ఆప్ పార్టీ నాయకులు కొర్లగుంది దొడ్డకేశవరెడ్డి, జె.వి.మంజునాథ్, దేశప్రేమి పార్టీ నాయకుడు షణ్ముఖప్ప, జిల్లా కాంగ్రెస్ నాయకులు కల్లుకంభ పంపాపతి, బోయపాటి విష్ణు, పాలికె సభ్యులు పి.గాదెప్ప, బుడా మాజీ అధ్యక్షుడు ఎన్.ప్రతాపరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచా రసమితి కో-ఆర్డినేటర్ అల్లం ప్రశాంత్, సీపీఎం పార్టీకి చెందిన ఎస్.వై.గురుశాంత్, సత్యబాబు, గంగిరెడ్డి తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రతిఘటన చేస్తున్న ఇండియా కూటమి

# కర్ణాటక వార్తలు

## బెళగావి లోక్‌సభకు మద్దతు ఇవ్వాల్సిందిగా ప్రభాకర కోరెకు షెట్టర్ మనవిః

బెళగావి, మార్చి31, ప్రభాత వార్త ప్రతినిధిః బెళగావి లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిని గెలిపించేందుకు పూర్తి మద్దతు ఇవ్వాలని మాజీ సిఎం బెళగావి బిజెపి అభ్యర్థి జగదీశ్‌షెట్టర్ అక్కడి బిజెపి ప్రముఖుడు ప్రభాకర కోరెను కోరారు. ఆయన ఆదివారం బెళగావిలోని కోరె నివాసానికి వెళ్లి తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా మనవి చేశారు. ఉత్తర కర్ణాటకలో ఎక్కడా తనకు సీటు రాకపోవటంతో బెళగావి టిక్కెట్టు ఇవ్వాలని కేంద్ర నాయకులకు మనవి చేశారు. తన ఉద్దేశం ఈసీటులో గెలవాలన్నదే తప్పా ఇక్కడి స్థానిక నాయకులకు అన్యాయం చేయాలన్నఆలోచన తనకు లేదని స్పష్టీకరించారు. కాగా ప్రభాకర కోరే కూడా బెళగావి లోక్‌సభ టిక్కెట్టు ఆకాంక్షిగా ఉన్నారు. ఆశావాదులను నిరాశ పరుస్తూ మాజీ సిఎం యడ్యూరప్ప మాకు వ్యతిరేకంగా నడిపిన రాజకీయం వలన ఈసారి ఎన్నికల్లో ప్రచారానికి దూరంగా ఉండాలని తీర్మానించినట్లు కోరె చెప్పారు. కర్ణాటక లింగాయత ఎడ్యూకేషన్ ఇనిస్టిట్యూషన్స్ పేరిట బెళగావి జిల్లాలో ప్రభాకరకోరె అతిపెద్ద విద్యాసంస్థల సముహాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో కెఎల్ఇ విద్యాసంస్థలు అంటే ఒక బ్రాండ్ నేమ్‌గా ఉంది. లక్షలాది మంది విద్యార్థులు ఈయన విద్యాసంస్థల్లో చదువుతున్నారు. బిజెపిలో ప్రభావం కలిగిన నాయకుడిగా ప్రభాకర కోరె పేరు పొందారు. ఈయన మద్దతు ఉంటే బెళగావిలో సగభాగం విజయం సాధించినట్లే అని షెట్టర్ చెప్పారు.


బెళగావిలో ఆదివారం కెఎల్ఇ విద్యాసంస్థల చైర్మన్ ప్రభాకరకోరె మద్దతు కోరిన మాజీ సిఎం జగదీశ్ షెట్టర్.

## బెంగళూరులో సుమలతను భేటిచేసి మద్దతు కోరిన కుమారస్వామిః

బెంగళూరు, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధిః మండ్యలోక్‌సభ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాల్సిందిగా దళపతి హెచ్‌డి, కుమారస్వామి మండ్య సిట్టి ంగ్ ఎంపీ సుమలతకు మనవి చేశా రు. ఆయన ఆదివారం స్థానిక జేపి నగర్‌లో సుమలత నివాసానికి పార్టీ నాయకుడు శరవణతో కలసి వెళ్లారు. ఈ సందర్బంగా కుమారస్వామి మండ్య సీటులో తాను పోటీ చేస్తునట్లు మిత్రపక్షాల అభ్యర్థిగా తనకు మద్దతు ఇవ్వాలని సుమలతను కోరారు. గత అయిదు సంవత్సరాల కిందట తాను ఆ ఎన్నికల్లో తన కుమారుడు నిఖిల్ కుమారస్వామిని పోటీకి దింపినట్లు ఆయన ఓటమి తరువాత మండ్య గురించి అసలు చర్చించలేదని అన్నారు. మండ్య జిల్లాలో జెడిఎస్‌కు బలం ఉంది. గత విధానసభ ఎన్నికల్లో ఒకచోట గెలిచాము. ఆరోచోట్ల బిజెపి కాంగ్రెస్ తరువాత రెండోస్థానంలో ఓట్లు పొందాము. ఈకారణాల చేతనే ఇక్కడ పోటీకి వచ్చానని అన్నారు. సుమలత మిత్రపక్షాలకు మద్దతు ఇస్తే తన గెలుపు ఇంకా సులువుగా ఉంటుందని చెప్పారు. కాగా సుమలత మాట్లాడుతూ తానుమండ్య సిట్టింగ్ ఎంపీగా తన కేడర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మండ్యలో పోటీ గురించి ఏప్రిల్ 3న మండ్యలో జరిగే అంబరీష్ అనుచరులు అభిమానుల సమావేశంలో వెల్లడిస్తామని ఇపుడే ఏమీ చెప్పలేనని అన్నారు. దీంతో కుమారస్వామి చేసేదిఏమీలేకవెనుదిరిగి వెళ్లారు.


బెంగళూరులో సుమలతు ను భేటిచేసిన దళపతి కుమారస్వామి

## తుమకూరులో ప్రచారంలో దూసుకెళుతున్న కాంగ్రెస్ ముద్దనుమేగౌడః

తుమకూరు, మార్చి31, ప్రభాతవార్త ప్రతినిధిః తుమకూరు లోక్‌సభ సీటును గెలుచుకునేందుకు కాంగ్రెస్ అభ్యర్థి ముద్దనుమేగౌడ ఎన్నికల ప్రచారంలో బిజెపి కంటే ముందంజలో ఉన్నారు. ఈయన మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర మరో మంత్రి కెఎన్.రాజణ్ణ సాయంతో జిల్లాలో అన్ని నియోజకవర్గాలను చుట్టి వస్తూ పార్టీ గెలుపునకు ఓటేయాలని ప్రజలకు మనవి చేస్తున్నారు. తుమకూరు జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ మధుగిరి, పావగడ గుబ్బి, తిపటూరు నియోజకవర్గాలను గెలుపొందగా బిజెపి తుమకూరు గ్రామీణ అర్బన్ , నియోజకవర్గాల్లో గెలుపొందింది. జిల్లాలో జెడిఎస్ తురువేకె, శిరా నియోజకవర్గంలో గెలుపొందింది. ఈ సారి కాంగ్రెస్‌పార్టీ తన అయిదు గ్యారంటీ స్కీముల ద్వారా మహిళల ఓట్లు పొందాలనే ప్రయత్నంలో ఉంటే బిజెపి కేంద్ర సర్కారు విజయాలను ఓటర్ల ముందు ఏకరువు పెడుతూ ఓటర్లకు గాలం వేసే ప్రయత్నాల్లో ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి ముద్దనుమేగౌడ సాత్వికుడిగా నియోజకవర్గంలో మంచి పేరు ఉంది. జిల్లా జడ్జిపదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి దిగిన ఈయనకు ఈసారి గెలుపు వరిస్తుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## మైసూరు చామరాజనగర సీట్లపైనే సిఎం కేంద్రీకరణ మరో 3రోజులు మైసూరులో మకాం :

మైసూరు, మార్చి31, ప్రభాతవార్త ప్రతినిధిః పాత మైసూరు ప్రాంతంలో ఈసారి కాంగ్రెస్‌పార్టీకు మరిన్ని సీట్లు గెలిపించేందుకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య కేంద్రీకరించి మైసూరు ప్రాంతంలో పనిచేస్తున్నారు. గత వారంలో మూడురోజులు మైసూరులో మకాం వేసి పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేసిన ముఖ్యమంత్రి మరో మూడురోజులు కూడా మైసూరులోనే ఉండి అక్కడి పార్టీ ప్రచారం పరిస్థితులను అవలోకించనున్నారు. ఈ మేరకు ఆదివారం సిఎం టూర్ ప్రోగ్రాం లో సమాచారం తెలిసింది. మైసూరు జిల్లా సిఎం సొంతజిల్లా కావటం ఆయన ఈసారి మైసూరుజిల్లా వరుణా నియోజకవర్గం నుంచి గెలిచిన కారణంగా తన సొంత జిల్లాలో మరియు పొరుగు జిల్లా చామరాజనగర జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు స్వయంగా దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. మరోవక్క ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ తన సోదరుడిని గెలిపించేందుకు బెంగళూరు రూరల్ సీటుపై కేంద్రీకరించి పనిచేయటంతో ఈసారి దక్షిణ కర్ణాటక జిల్లాలు కాంగ్రెస్ బిజెపి పార్టీల నేరుగా పోటీకి గోదా సిద్ధమైంది. మిత్రపక్షాల పోటీగా కోలారు, హాసన్, మండ్య సీట్లలో జెడిఎస్ తన అభ్యర్థులను నిలిపింది. తొలిదశ పోలింగ్ ఏప్రిల్ 26న జరగనుంది. ఈ కారణం ఏత తొలి దశ ఎన్నికలుపై సిఎండిసిఎంలు కేంద్రీకరించి పనిచేస్తున్నారు. బిజెపి నాయకులు పాత మైసూరులో జెడిఎస్ దోస్తీతో మరిన్ని సీట్లు గెలవాలని వ్యూహం పన్నగా కాంగ్రెస్ పార్టీ ఈ రెండు పార్టీలను ఓడించేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకుంది.

## బెంగళూరు రూరల్ లోక్‌సభ ఎన్నికలు : కొనసాగుతున్న పార్టీ నాయకుల వలసలు :

రామనగర, మార్చి31, ప్రభాతవార్త ప్రతినిధిః బెంగళూరు గ్రామీణ జిల్లాలో పాలకపక్షం కాంగ్రెస్ తరపున పోటీచేసిన డికె.సురేష్ తన గెలుపునకు మార్గం సుగమం చేసుకునేందుకు రామనగర జిల్లాలో బిజెపి జెడిఎస్ పార్టీల నాయకులను కాంగ్రెస్ లో చేర్చేపనిలో బిజీగా ఉండిపోయారు. ఆదివారం దీనిలో భాగంగా చెన్నపట్టణ తాలూకా మాజీ ఎంఎల్ఏ బిజెపి మాజీ మంత్రి సిపి.యోగేశ్వర్ తనయురాలు నిషా యోగేశ్వర్‌ను కాంగ్రెస్ చేరారు. కెపిసిసి అధ్యక్షుడు డికె.శివకుమార్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సోమవారం చెన్నపట్టణలో బిజెపి అభ్యర్థి డాక్టర్ సిఎన్.మంజునాథ్ తరపున రోడ్‌షో జరిపే కొన్ని గంటలకు ముందు అక్కడి ప్రముఖ నాయకుడు బిజెపి నేత సిపి.యోగేశ్వర్ తనయురాలిని కాంగ్రెస్ పార్టీలోనికి రప్పించుకుంది. తాను ఎలాంటి రాజకీయ పదవులను ఆశించి కాంగ్రెస్‌లో చేరటం లేదని ఈపార్టీలో పనిచేయాలనే ఉద్దేశంతోనే ఇక్కడకు వచ్చినట్లు నిషా యోగేశ్వర్ చెప్పారు. తన రాజకీయభవిష్యత్ గురించి చెన్నపట్టణ తాలూకా ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ మహిళా సబలీకరణ కోసం సిద్దరామయ్య నాయకత్వంలో బాగా పనిచేస్తోంది. ఈ కారణంచేతనే కాంగ్రెస్‌లో చేరానని నిషా చ ప్పారు.

## కోలారు జిల్లా లోక్‌సభ సీటును కాంగ్రెస్ గెలవాల్సిందే : పోట్లాటలు పక్కనపెట్టి అభ్యర్థి గెలుపునకు పనిచేయండి : కాంగ్రెస్ అధిష్ఠానం హెచ్చరిక

కోలారు, మార్చి31, ప్రభాతవార్త ప్రతినిధిః కోలారు లోక్‌సభ సీటుకు కాంగ్రెస్ తరపున పోటీ కి దిగిన కెవి.గౌతమ్‌ను ఆజిల్లాలోని రెండువర్గాలవారు తప్పనిసరిగా గెలిపించాల్సిందే అని కాంగ్రెస్ అధిష్టానం ఆదివారం హెచ్చరించింది. ఈజిల్లాలో మాజీమంత్రి రమేష్ కుమార్, మంత్రి కెహెచ్ మునియప్పలు తమ వర్గం వారికే టిక్కెట్లు ఇవ్వాలని తలపడటంతో కాంగ్రెస్ నాయకత్వం ఇరువర్గాలను సముదాయించి మధ్యేమార్గంగా బెంగళూరు కేంద్ర జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గౌతమ్‌నుకు టిక్కెట్టు ఇచ్చింది. ఈయన్ని రెండువర్గాల నాయకులు కలసికట్టుగా పనిచేసి గెలిపించాలని కోరింది. ఏదైనా కారణాల చేత కాంగ్రెస్ ఓటమి జరిగితే రమేష్‌కుమార్ వర్గంలోని మంత్రి డాక్టర్ ఎంసి.సుధాకర్‌కు, కెహెచ్‌మునియప్పలకు మంత్రిపదవులు ఊడటం గ్యారంటీ అని హెచ్చరించింది. రెండువర్గాలు గౌతం ను గెలిపించితీరాలని ఆదేశించారు. ఈమేరకు సిఎం డిసిఎం కూడా వీరికి సందేశాలను పంపారు.

## కర్ణాటకలో వడగాలులు : ఈశాన్య కర్ణాటకలో ఎండవేడిమి తీవ్రంః

కల్బుర్గి, మార్చి31, ప్రభాతవార్త ప్రతనిధిః కర్ణాటకలో గత పదినెలలుగా వాడ జాడ కనిపించకపోవటంతో ఈసారి ఫిబ్రవరి రెండోవారం నుంచే ఎండలు తీవ్రంగా ఉన్నాయి. మార్చి చివరివారంలో ఈశాన్యకర్ణాటక ప్రాంత జిల్లాలైన బళ్లారి, కొప్పళ్, రాయచూరు, కల్బుర్గి, యాదగిరి బీదర్ జిల్లాల్లో ఎండ వేడిమి తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో సగటున 40నుంచి 44డిగ్రీల సెల్షియస్ ఎండలు కాస్తున్నాయి. వాతావరణం ఒక్కసారిగా వేడెక్కతుండటంతో ప్రజలు హైరానా పడుతున్నారు. వచ్చే మూడురోజుల్లో ఎండవేడిమి అధికంగా ఉంటుందని బెంగళూరు వాతావరణ విభాగం అధికారులు తెలియజేశారు. ప్రజలు తగిన రక్షణ ఏర్పాట్లు చేసుసోవాలని కోరారు.

## చిత్రదుర్గలో బిజెపి తిరుగుబాటు అభ్యర్థిగా ఎంఎల్ఏ కొడుకు 3న నామినేషన్

చిత్రదుర్గ, మార్చి31, ప్రభాతవార్త ప్రతినిధిః కర్ణాటకలో తొలిదశ ఎన్నికలు జరిగే 14 నియోజకవర్గాల్లో ఒకటైన చిత్రదుర్గ లోక్‌సభ సీటును బిజెపి అక్కడి స్థానికులకు ఇవ్వకుండా మాజీ ఉపముఖ్యమంత్రి బాగలకోట జిల్లా కు చెందిన గోవిందకారజోళకు కేటాయించటాన్ని నిరసిస్తూ హొళల్కెరె బిజెపి ఎంఎల్ఏ చంద్రప్ప కుమారుడు రఘునందన్ చంద్రప్ప ఏప్రిల్3న ఇండిపెండెంట్ సభ్యుడిగా నామినేషన్ వేస్తారని తెలిపారు. ఈమేరకు ఆదివారం చిత్రదుర్గలో ఎంఎల్ఏతో రాజీ చేసుకునేందుకు బిజెపి నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చిత్రదుర్గ లోక్‌సభ నియోజకవర్గం మొదటినుంచి ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం. ఇక్కడ ఇన్నాళ్లు కాంగ్రెస్ బిజెపి జనతాదళ్ పార్టీలు ఎస్టీ అభ్యర్థులనే పోటీకి నిలిపారు. ఈసారి రిజర్వేషన్లు మారటంతో ఇక్కడ ఎస్సీ అభ్యర్థులు పోటీకి దిగారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రప్ప పోటీ చేస్తుండగా బిజెపి తరపున తాజాగా గోవిందకారజోళ అభ్యర్థిగా నిలబడ్డారు. ఈయన చివరిక్షణంలో ఇక్కడ పోటీకి దిగారు. ఇన్నాళ్లు చిత్రదుర్గ జిల్లాలో ఎలాంటి సంబంధాలు లేని గోవింద కారజోళను ఇక్కడికి దిగుమతి చేయటం స్థానిక నాయకులు జీర్ణించుకోవటం లేదు. తమవారికి లేదా గతంలో పనిచేసిన మాజీ సభ్యుడు జనార్ధనస్వామికి టిక్కెట్టు ఇవ్వకుండా గోవిందకారజోళను దేనికోసం పోటికి దింపారని వీరు ప్రశ్నిస్తున్నారు. సిట్టింగ్ సభ్యుడు కేంద్రమంత్రి ఎ.నారా యణస్వామికి టిక్కెట్టు నిరకరించి ఇపుడు కొత్త అభ్యర్థిని పోటీకి దింపటం బాగోలేదని అసమ్మతి వాదులు ప్రశ్నిస్తున్నారు. ఈసీటు కోసం బిజెపి ఎం ఎల్ఏ చంద్రప్ప తనయుడు రఘునందన్ ప్రయత్నించి భంగపాటు చెందట ంతో ఆయన ఈనెల 3న స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తామని ప్రకటించారు.

## కర్ణాటక సమాచార కమిషనర్ పై బదిలీ వేటుః

బెంగళూరు, మార్చి31, ప్రభాతవార్త ప్రతినిధిః కర్ణాటక సమాచారశాఖ కమిషనర్ హేమంత్ నింబాళ్కర్ పై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. ఈమేరకు ఆదివారం తెలిపిన సమాచారం మేరకు హేమంత్ నింబాళ్కర్‌ను బదిలీ చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఆయన స్థానంలో బిబిఎంపి స్పెషల్ కమిషనర్ సూరళ్కర్ వికాస్‌ను నియమించారు. కర్ణాటక లోక్‌సభ ఎన్నికల్లో కారవార కాంగ్రెస్ అభ్యర్థిగా అంజలీ నింబాళ్కర్ పోటీ చేస్తున్నారు. ఈమె హేమంత్ నింబాళ్కర్ ధర్మపత్ని. లోక్‌సభ ఎన్నికల్లో ఈ అధికారి పక్షపాతానికి పాల్పడ్డారని తక్షణం ఈయన్ని బదిలీ చేయాలని రాష్ట్ర బిజెపి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీంతో ఎన్నికల ంఘం హేమంత్ నింబాళ్కర్‌ను బదిలీ చేసింది.

## చిక్కబళ్లాపుర మద్దతు కోసం ఎస్ఆర్.విశ్వనాథ్‌ను కలిసిన డాక్టర్ సుధాకర్ : అసమ్మతి కొనసాగింపుః

చిక్కబళ్లాపుర, మార్చి31, ప్రభాతవార్త ప్రతినిధిః తన కుమారుడికి చిక్కబళ్లాపుర సీటుకోసం బిజెపి తరుపున సకల ప్రయత్నాలు చేసిన బెంగళూరు యలహంక శాసనసభ్యుడు ఎస్ఆర్.విశ్వనాథ్ అక్కడి బిజెపి అధికృత అభ్యర్థికి మద్దతు నిరాకరించారు. తన కుమారుడు అలోక్ కు చిక్కబళ్లాపుర సీటు లభిస్తుందని వి శ్వాసంతో ఉన్న విశ్వనాథ్‌కు ఆపార్టీ అధిష్టానం చివరి నిమిషంలో డాక్టర్ సుధాకర్‌కు టిక్కెట్టు ఇచ్చింది. దీంతో విశ్వనాథ్ పార్టీ నాయకత్వంపై కోపగించుకున్నారు. ఆయన్ని భేటీచేసేందుకు ఆదివారం యలహంక నివాసానికి వచ్చిన డాక్టర్ సుధాకర్‌ను విశ్వనాథ్ చివరివరకు భేటీ చేయలేదు. ఈ విషయం గురించి యడ్యూరప్పకు సుధాకర్ ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించలేదు. బిజెపి అగ్రనాయకుడు అమిత్‌షా సోమవారం కర్ణాటకలో ప్రచారంకోసం రానుండటంతో అదేరోజు బిజెపి అభ్యర్థులు పలుచోట్ల నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈనేపథ్యంలో చిక్కబళ్లాపుర లోక్‌సభకు ఎస్ఆర్.విశ్వనాథ్ మద్దతు పొందటానికి డాక్టర్ సుధాకర్ ప్రయత్నించగా అవి ఫలించలేదు. మాజీ సిఎం యడ్యూరప్ప కూడా విశ్వనాథ్‌కు టిక్కెట్టు ఇప్పించటంలో విఫలం అయ్యారు. ఇవాళ యడ్యూరప్ప కూడా విశ్వనాథ్‌కు పలుసార్లు ఫోను చేసినా కూడా ఆయన రిసీవ్ చేసుకోలేదు. చిక్కబళ్లాపుర లోక్‌సభ నియోజకవర్గం లో అత్యధిక ఓటర్లు ఉన్న యలహంకలో బిజెపి శాసనసభ్యుడి మద్దతు లభించకపోతే దాని ప్రభావం ఎన్నికల ఫలితాలపై కనిపిస్తుంది. తనకు లేదా తన కుమారిడికి సీటు ఇస్తే నాలుగు లక్షల పైగా మెజారిటీను బిజెపికు తెస్తామని విశ్వనాథ్ ఇటీవల యడ్యూరప్ప భేటీచేసినపుడు తెలియ జేశారు. మారిన రాజకీయ పరిణామాల్లో ఈయన ఎటువైపు మద్దతు ఇస్తారో వేచి చూడాలి.

## ప్రహ్లాద్ జోషిని అనివార్యంగా ఓడిస్తాం : దింగాలేశ్వర మఠాధిపతి

హుబ్బళ్లీ, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధిః మధ్య కర్ణాటక ప్రాంతంలో లింగాయత కులస్తులను తొక్కి వేసి తన రాజకీయ సౌధం నిర్మించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో అనివార్యంగా ఓడిస్తామని శిరహట్టి భావైక్యత పీఠం మఠాధిపతి ఫకీర దింగాలేశ్వర స్వామి జీ చెప్పారు, ఆయన ఆదివారం ధార్వాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 25సంవత్సరాలుగా ప్రహ్లాద్‌జోషికి లింగాయత సముదాయం మద్దతు ఇచ్చాము. ఆయన మా సముదాయం కోసం ఏమీ చేయలేదు. ఈసారి జోషిని ఈనెల 31లోగా బదిలీ చేసి ధార్వాడకు వేరే అభ్యర్థిని నిలబెట్టాలని బిజెపి నాయకులకు మనవి చేశము. వారు మా మనవిను పట్టించుకోలేదు. ఈ కారణం చేత వచ్చే మూడోతేదిన ధార్వాడలో లింగాయత మఠాధిపతులు మరోసారి సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. మా మనవి బిజెపి పురస్కరించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించా రు. మేము బిజెపికి వ్యతిరేకం కాదు. ప్రహ్లాద్ జోషిని ఇక్కడ నుంచి మార్చాలన్నదే మా డిమాండ్ అని ఫకీర దింగాలేశ్వర స్వామిజీ చెప్పారు.


దింగాలేశ్వర మఠాధిపతి

